# తెలుగు గళం

E69 NEWS

సామాన్యుల గుండె చప్పుడు

AUG 31


## తెలుసుకుందాం !

ఆగస్టు 31: చరిత్రలో ఈరోజు

- 1864: హరికథా పితామహుడు ఆదిభట్ల నారాయణదాసు జననం
- 1925: కవి, గేయ రచయిత ఆరుద్ర జననం
- 1932: కథా రచయిత రావిపల్లి నారాయణరావు జననం
- 1934: తెలుగు సినీ రచయిత రాజశ్రీ జననం
- 1969: మాజీ భారత క్రికెటర్ జవగల్ శ్రీనాథ్ జననం
- 2014: సినీ దర్శకుడు బాపు మరణం
- 2020: భారతదేశ 13వ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ మరణం


ఆదివారం తెలుగు గళం 31 ఆగస్టు తెలంగాణ - ఆంధ్రప్రదేశ్


## ట్రంప్ అక్రమాలను కప్పిపుచ్చడం మానుకోవాలి



వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత్‌పై అదనపు సుంకాలతో కలిపి 50 శాతం పన్నులను విధించిన సంగతి తెలిసిందే. అయితే ట్రంప్ విధించిన సుంకాలు చట్టవిరుద్ధమని తాజాగా ఆ దేశ ఫెడరల్ కోర్టు తీర్పునిచ్చింది. కోర్టు తీర్పు అనంతరం ఆ దేశ ప్రతిపక్ష పార్టీ డెమోక్రటిక్ పార్టీ ట్రంప్‌పై తీవ్రంగా విరుచుకుపడుతోంది. తాజాగా ట్రంప్ విధించే సుంకాలకు ముగింపు కాలని ప్రతినిధుల సభలో తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని స్పీకర్ మైక్ జాన్సన్‌ను డెమోక్రాట్ ప్రతినిధి గ్రెగొరీ మీక్స్ కోరారు. అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికారాల చట్టం (ఐఇఇపిఎ) ట్రంప్ సుంకాలు విధించడానికి అనుమతించదని ఫెడరల్ కోర్టు తీర్పునిచ్చింది. దీంతో ట్రంప్ అక్రమంగా.. అన్యాయంగా.. చట్టవిరుద్దంగా సుంకాలను విధించారు. ఈ చట్టవిరుద్ధమైన పనిని ట్రంప్ కప్పిపుచ్చుకోవడాన్ని ప్రతినిధుల సభ స్పీకర్ జాన్సన్ ఆపాలని డెమోక్రటిక్ ప్రతినిధి గ్రెగొరీ మీక్స్ కోరారు. ట్రయల్, అప్పీలేట్ కోర్టులు రెండూ ట్రంప్ విధించిన సుంకాలు చట్టవిరుద్ధమని చెప్పాయని మీక్స్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఐఇఇపిఎ అనేది టారిఫ్ చట్టం కాదు. ట్రంప్ తనకిష్టమొచ్చినట్టుగా సుంకాలను పెంచడం.. ఆ అక్రమాలను ఆయన కప్పిపుచ్చడం మానుకోవాలని, సుంకాలను విధించడానికి ముగింపు పలకడానికి తన తీర్మానాలను సభలో ప్రవేశపెట్టాలని గ్రొగెరీ మీక్స్ కోరారు.

## దారుణ హత్యకు గురైన మాజీ ఉక్రెనియన్ పార్లమెంటరీ స్పీకర్ ఆండ్రిరు



క్రైవ్ : మాజీ ఉక్రెనియన్ పార్లమెంటరీ స్పీకర్ ఆండ్రిరు పరుబిరు ఎల్వివ్ నగరంలో శుక్రవారం దారుణ హత్యకు గురయ్యాడు. ఓ దుండగడు ఆండ్రిరుపై బుల్లెట్ల వర్షం కురింపించాడు. తుపాకీతో అతి దారుణంగా కాల్చి చంపి పరారయ్యాడు. ఈ హత్యను ఉక్రెయిన్ అధ్యక్షుడు తీవ్రంగా ఖండించారు. ఆయన మృతి పట్ల జెలెన్‌స్కీ విచారం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని ఉక్రెయిన్ అంతర్గత వ్యవహారాల మంత్రి ఇహెూర్ క్లైమెంకో, ప్రాసిక్యూటర్ జనరల్ రుస్లాన్ క్రావ్‌చెంకో తెలిపారని.. ఆండ్రిరు కుటుంబ సభ్యులకు తన సానుభూతి తెలుపుతున్నట్లు జెలెన్‌స్కీ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ఇక ఈ హత్య ఘటనపై తాను అవసరమైన చర్యలన్నింటనీ తీసుకుంటానని చెప్పారు. ఈ ఘటనపై ఆయన దర్యాప్తుకు ఆదేశించారు. పరుబిరు రాజకీయ నేత. ఈయన 2010లో పార్లమెంటరీ స్పీకర్‌గా పనిచేశారు

## కేవలం రెండు రోజుల్లోనే 96 శాతం పెరిగిన కొత్త ఓటర్ల దరఖాస్తులు



పాట్నా : కేవలం రెండు రోజుల్లోనే కొత్త ఓటర్ల దరఖాస్తులు 96.6 శాతం మేర పెరిగాయి. ఎస్ఐఆర్ ప్రక్రియపై అభ్యంతరాలు వ్యక్తం చేసేందుకు 29వ రోజుకి చేరుకుంది. సెప్టెంబర్ 1తో గడువు ముగియనుండడంతో కొత్త ఓటర్ల దరఖాస్తుల సంఖ్య అమాంతం పెరిగింది. ఇసి అధికారిక సమాచారం ప్రకారం.. కొత్త ఓటర్లను చేర్చుకోవడానికి 8,51,788 మంది ఫారం 6 సమర్పించారని తెలిపింది. ఆగస్టు 26 -28 కేవలం ఈ రెండు రోజుల్లోనే 4.18 లక్షలకు పైగా ఫారం 6 అందాయి. అంటే 48 గంటల్లోనే కొత్త ఓటర్ల సంఖ్య 96.6 శాతం పెరిగింది.

కాగా, ఆగస్టు 21 నాటికి ఎస్ఐఆర్‌పై ఓటర్ల నుంచి ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం కాలేదు. అదే ఆగస్టు 22 నాటికి ట్రెండ్ మారింది. ఇసికి 84,305 క్లెయిమ్‌లు అందాయి. ఇక ఆగస్టు 23కి 99,656, ఆగస్టు 24కి 1,21,143, ఆగస్టు 25: 1,40,931, ఆగస్టు 26 : 1,62,453, ఆగస్టు 27 : 1,78,948, ఆగస్టు 28: 1,95,802కి పెరిగింది.


మిగతాది 3వ పేజీలో


## ట్రంప్ సుంకాలు చట్టవిరుద్ధం.. అమెరికా ఫెడరల్ కోర్టు




వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలు చట్టవిరుద్ధమనిఅమెరికా ఫెడరల్ కోర్ట తీర్పునిచింది. టారిఫ్‌లను విధించేందుకు అధ్యక్షుడికి విస్తత అధికారాలు లేవని స్పష్టం చేస్తూ, ఓ ఫెడరల్ అప్పీల్స్ కోర్టు సంచలన వాఖ్యలు చేసింది. ఈ తీర్పుపై డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. ఇది అత్యంత పక్షపాతంతో కూడుకున్న నిర్ణయమని, దీనిపై సుప్రీంకోర్టులో అప్పీల్ చేస్తామని ఆయన తన ట్రూత్ సోషల్ ఖాతాలో పేర్కొన్నారు. "ఈ తీర్పు ఇలాగే కొనసాగితే, అది అమెరికాను నాశనం చేస్తుంది" అని ఆయన వ్యాఖ్యానించారు. కాగా ట్రంప్ సుప్రీంకోర్టుకు అప్పీల్ చేసుకునేందుకు వీలుగా ఈ తీర్పు అమలును అక్టోబర్ 14 వరకు కోర్టు నిలిపివేసింది. అప్పటివరకు ప్రస్తుతం ఉన్న టారిఫ్‌లు యథావిధిగా అమల్లో ఉంటాయి. ఈ తీర్పు సుప్రీంకోర్టులో కూడా నిలబడితే, భారత్‌పై విధించిన 25 శాతం ప్రతిస్పందన సుంకం రద్దవుతుంది.

## చైనాకు చేరుకోనున్న మోడీ

బీజింగ్ : జపాన్ పర్యటన అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ శనివారం చైనాకు చేరుకోనున్నారు. చైనాలో టియాంజిన్‌లో ఆగస్టు 31 %-% సెప్టెంబర్ 1 తేదీల్లో జరుగుతున్న షాంగై సహకార సంస్థ (ఎస్‌సిఓ) శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనడానికి మోడీ షాంగైకి వెళ్లనున్నారు. అమెరికా విధించిన 50 శాతం సుంకాలు అమల్లోకి వచ్చిన తర్వాత జరుగుతున్న సమావేశం కావడంతో ఈ సమ్మిట్ భారత్‌కి చాలా కీలకమని చెప్పుకోవచ్చు. ఈ శిఖరాగ్ర సమావేశానికి రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ కూడా హాజరుకానున్నారు. కాగా, ఈ షాంగై సహకార సంస్థలో 10 సభ్య దేశాలున్నాయి. వాటిల్లో భారత్, బెలారస్, చైనా, ఇరాన్, కజకిస్తాన్, కిర్గిజిస్తాన్, పాకిస్తాన్, రష్యా, తజికిస్తాన్, ఉజ్బెకిస్తాన్‌లు ఉన్నాయి. ఈ సమావేశానికి ఈ దేశాధినేతలు హాజరుకానున్నారు

## డిసెంబర్‌లో భారత్‌కు పుతిన్



మాస్కో: రష్యా అధ్యక్షులు వ్లాదిమిర్ పుతిన్ డిసెంబర్‌లో అధికారికంగా భారత్‌లో పర్యటించనున్నారు. ఈ విషయాన్ని క్రెమ్లిన్ శుక్రవారం ప్రకటించింది. భారత్-రష్యాల మధ్య సంబంధాలు మరింత సన్నిహితమవుతున్న సమయంలో.. రష్యా నుంచి చమురు కొనుగోలు నేపథ్యంలో భారత్‌పై అమెరికా అదనపు సుంకాలు విధించిన తరువాత ఈ పర్యటన జరుగుతుందని క్రెమ్లిన్ తెలిపింది. చైనాలో సోమవారం జరిగే ప్రాంతీయ శిఖరాగ్ర సమావేశంలో పుతిన్ మోడీ భేటీ జరగనుందని క్రెమ్లిన్ ప్రతినిధి యూరి ఉషాకోవ్ తెలిపారు. పుతిన్ డిసెంబర్ పర్యటనకు సన్నాహకంగా ఈ భేటీ ఉంటుందని అన్నారు. సోవియట్ యూనియన్ కాలం నుంచి ఇరుదేశాల మధ్య స్నేహపూర్వక సంబంధాలు కొనసాగుతున్నాయి. ఉక్రెయిన్‌తో సంక్షోభం తరువాత పుతిన్ తన విదేశీ ప్రయాణాలను గణనీయంగా తగ్గించుకున్నారు. అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు (ఐసిసి) పుతిన్‌పై అరెస్టు వారెంట్ జారీ చేయడమే ఇందుకు కారణం. భారత్ ఐసిసిలో సభ్య దేశం కాదు కాబట్టి పుతిన్‌ను అదుపులోకి తీసుకోవాల్సిన బాధ్యత లేదు.

## జపాన్ బుల్లెట్ రైలులో మోడీ ప్రయాణం



రెండు రోజుల పర్యటనలో భాగంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ జపాన్‌కు వెళ్లిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఆయన అక్కడ బుల్లెట్ రైలులో ప్రయాణించారు. ఆ దేశ ప్రధాని షిగేరు ఇషిబాతో కలిసి టోక్యో నుండి 370 కిలోమీటర్ల దూరంలో ఉన్న సెండాయ్‌కు బుల్లెట్ రైలులో ప్రయాణించారు. ప్రధాని మోడీతో తన ప్రయాణ చిత్రాలను పంచుకుంటూ, జపాన్ ప్రధాని ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. "ప్రధానమంత్రి మోడీతో సెండారుకు వెళ్తున్నాను. నిన్న రాత్రి మాదిరిగానే, నేను కారులో ఆయనతో పాటు వెళ్తాను." అంతకుముందు ప్రధాని మోడీ 16 జపాన్ ప్రిఫెక్చర్ల గవర్నర్‌లను కలిశారు.

## లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ పంచాయతీ కార్యదర్శి

తెలంగాణ రాష్ట్రంలో అవినీతి నిరోధక సంస్థ ఏసీబీ తన దూకుడును మరింత పెంచింది. గత కొన్నేళ్లుగా అవినీతి పెరుగుతున్నందుకు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తుండగా, ఇటీవల కాలంలో ఏసీబీ అందిన ప్రతి ఫిర్యాదుపై వేగంగా స్పందిస్తోంది. ప్రభుత్వ ఉద్యోగులు లంచం డిమాండ్ చేసిన ప్రతిసారీ బాధితులు నేరుగా ఏసీబీని సంప్రదిస్తున్నారు. దీంతో అవినీతిపరులపై వరుసగా ఉచ్చులు పడుతున్నాయి. తాజాగా పద్దెనిమిదేళ్లుగా కొనసాగుతున్న అవినీతి ప్రవర్తనకు మరో ఉదాహరణగా వీణవంక మండలం చల్లూరు గ్రామంలో ఘటన చోటుచేసుకుంది. అక్కడి పంచాయతీ కార్యదర్శి కుంభం నాగరాజు ఒక ఇంటి నిర్మాణానికి హౌస్ నెంబర్ ఇవ్వాలంటే డబ్బు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. లంచం ఇవ్వడానికి ఇష్టపడని బాధితుడు నేరుగా ఏసీబీని సంప్రదించాడు. వెంటనే డీఎస్పీ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలోని బృందం ప్లాన్ ప్రకారం ఉచ్చు వేసింది. నిర్ణయించిన స్థలంలో లంచం తీసుకుంటున్న క్షణంలోనే ఏసీబీ అతన్ని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుంది.

విద్యుత్ శాఖ ఉద్యోగులు

ఈ వార్త గ్రామంలో వేగంగా వ్యాపించడంతో గ్రామస్తులు కార్యాలయం వద్ద చేరి టపాసులు పేల్చి సంబరాలు జరిపారు. అవినీతి పాలు అయిన అధికారిని పట్టుకోవడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేయడం గమనార్హం. ఇది ఒక్క సంఘటన మాత్రమే కాదు. గత మూడు నెలల్లో ఏసీబీ తెలంగాణ లో 40కి పైగా లంచాల కేసులను నమోదు చేసింది. వీటిలో పలు సందర్భాల్లో మున్సిపల్ అధికారులు, రెవెన్యూ సిబ్బంది, విద్యుత్ శాఖ ఉద్యోగులు, పోలీస్ సిబ్బంది కూడా ఉన్నారు.

## మహిళల భద్రతలో మేటి విశాఖ, ముంబయి !

### ఢిల్లీ, కోల్‌కతాలలో భయం..భయం.. : నారీ నివేదిక వెల్లడి




న్యూఢిల్లీ : దేశంలో మహిళలకు అత్యంత సురక్షితమైన నగరాల జాబితాలో విశాఖపట్నం చోటు సంపాదించుకుంది. దేశ ఆర్థిక రాజధాని ముంబయి, భువనేశ్వర్, కోహిమా, ఐజ్వాల్, గ్యాంగ్‌టక్, ఇటానగర్‌లు కూడా ఆ జాబితాలో వున్నాయి. మహిళలకు రక్షణ లోపించిన నగరాల జాబితాలో దేశ రాజధాని ఢిల్లీ, కోల్‌కతా, శ్రీనగర్, రాంచి, పాట్నా, జైపూర్, ఫరీదాబాద్ ఉన్నాయి. మహిళల భద్రతపై జాతీయ వార్షిక నివేదిక, సూచీ (నారీ)-2025 ఈ జాబితాలను రూపొందించింది. దేశవ్యాప్తంగా 31 నగరాల్లో 12,770మంది మహిళలను సర్వే చేసి రూపొందించిన ఈ జాతీయ సూచికను గురువారం విడుదల చేశారు. ఈ నివేదిక ప్రాతిపదికన జాతీయ భద్రత 65శాతం వుంది. ఈ ప్రామాణికతలను దృష్టిలో వుంచుకుని నగరాలను 'చాలా ఎక్కువ, ఎక్కువ, తక్కువ, చాలా తక్కువ' అనే కేటగిరీలుగా వర్గీకరించారు. కోహిమా, జాబితాలోని ఇతర టాప్ ర్యాంక్‌లో వున్న నగరాల్లో లింగ సమానత్వం కూడా బలంగా వుంది. పౌర భాగస్వామ్యం, పోలీసింగ్, మహిళలకు అనుకూలమైన రీతిలో మౌలిక సదుపాయాలు వంటి విషయాల్లో కూడా ఈ నగరాలు టాప్‌లో వున్నాయి.

## కేసీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి ఫైర్



బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి (%ఖశీఎఱఅతీవ౨౨౨ ఎవఅఝ =వ౨౨౨%) కఠిన వ్యాఖ్యల చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక రేపటి నుంచి అసెంబ్లీలో చర్చకు రానుందని తెలిపారు. ఆ చర్చకు కేసీఆర్ తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన డిమాండ్ చేశారు. కేసీఆర్ సభకు రాకపోతే కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన తప్పులను ఆయన స్వయంగా అంగీకరించినట్టేనని కోమటిరెడ్డి స్పష్టం చేశారు. ఆ అంశంలో తప్పు జరిగిందని తెలుసు కాబట్టే కేసీఆర్ భయపడుతున్నారని ఎద్దేవా చేశారు. భయంతోనే ఆయన న్యాయస్థానాన్ని ఆశ్రయించారని ఆరోపించారు. అసెంబ్లీకి రావాలి. తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలి అని కోమటిరెడ్డి హెచ్చరించారు. ప్రభుత్వ ఆరోపణలకు జవాబివ్వాలని కేసీఆర్‌ను సవాల్ విసిరారు. రాష్ట్ర ప్రజల ముందు నిజాలు బయట పెట్టాల్సిన బాధ్యత ఆయనపై ఉందని గుర్తు చేశారు.

## ఓటర్ అధికార్ యాత్రలో అఖిలేష్ యాదవ్



చాప్రా : లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ ఓట్ చోరీకి వ్యతిరేకంగా చేపట్టిన ఓటర్ అధికార్ యాత్రలో ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సమాజ్‌వాది పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ పాల్గొననున్నారు. ఈరోజు బీహార్‌లోని సరన్‌లో ఈ యాత్ర ప్రారంభం కానుంది. ఈ విషయాన్ని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కె.సి వేణుగోపాల్ వెల్లడించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి జరుగుతున్న ఈ చారిత్రక ఉద్యమంలో భాగస్వాములవుతున్న అఖిలేష్‌కి ఇండియా బ్లాక్ నేతలు సాదర స్వాగతం పలికారు. కాగా, నేడు ఓటర్ అధికార్ యాత్రలో అఖిలేష్‌జీ చేరారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి జరుగుతున్న ఈ చారిత్రక ఉద్యమంలో పాల్గొనేందుకు వచ్చిన ఆయనకు స్వాగతం. బిజెపి ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తోంది. దీనికి వ్యతిరేకంగా జరిగే పోరాటంలో అఖిలేష్ మాకు బలమైన మిత్రుడు. ఉత్తరప్రదేశ్‌తోపాటు దేశవ్యాప్తంగా పేదలు, అణగారిన వర్గాల గొంతుకగా అఖిలేష్ ఉంటారు' అని కెసి వేణుగోపాల్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ఈ యాత్ర సెప్టెంబర్ 1న ముగియనుంది.

## 'అగ్రసీమ'గా రాయలసీమ

- ఇందుకు బ్లూప్రింట్ సిద్ధం
- కుప్పానికి ఇప్పుడు నీళ్లచ్చాయి. వచ్చే ఏడాది చిత్తూరుకూ ఇస్తాం
- బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- 'పరమసముద్రం'లో జలహారతి




తిరుపతి బ్యూరో : రాయలసీమను అగ్రసీమగా అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. రాయలు ఏలిన కాలంలో రతనాల సీమగా ఉన్న ఈ ప్రాంతం వరుస కరువుతో రాళ్లసీమగా మారిందని, తమ ప్రభుత్వం రాయలసీమ అభివృద్ధికి కృతనిశ్చయంతో పనిచేస్తోందని అన్నారు. ఇందుకు బ్లూప్రింట్ సిద్ధంగా ఉందని తెలిపారు. కర్నూలు జిల్లా మన్యాల నుంచి 738 కిలోమీటర్లు దూరం కృష్ణా జలాలను తీసుకొచ్చామన్నారు. కుప్పం నియోజకవర్గం పరమసముద్రం గ్రామంలో హంద్రీనీవా బ్రాంచి కెనాల్ వద్ద కృష్ణా జలాలకు ముఖ్యమంత్రి జలహారతి ఇచ్చారు. హంద్రీనీవా కాల్వ విస్తరణ పనుల పైలాన్‌ను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆరు పరిశ్రమలకు సంబంధించి ఎంఒయులు కుదుర్చుకున్నారు. చంద్రబాబు మాట్లాడుతూ ఇప్పటివరకూ 12 పరిశ్రమలు వచ్చాయని, రూ.3,908 కోట్ల పెట్టుబడులు పెట్టారని, 15,600 మందికి ఉద్యోగాలు, 26,581 మందికి పరోక్ష ఉపాధి లభిస్తుందని తెలిపారు. 2024 ఎన్నికల్లో సీమ ప్రజలు వైసిపికి ఏడు సీట్లకే సరిపెట్టారని, తమను ఆదరించిన సీమ ప్రజల అభివృద్ధే ధ్యేయంగా టిడిపి కూటమి ప్రభుత్వం కంకణబద్ధమై ఉందన్నారు. రాయలసీమలో ఇరిగేషన్, హార్టికల్చర్, అగ్రికల్చర్, పరిశ్రమలకు పెద్దపీట వేస్తూ అగ్రసీమగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఒకప్పుడు రాయలసీమలో కరువు వస్తే పశువుల కోసం రైళ్లలో నీళ్లు తెప్పించి కాపాడుకున్నామని, తాను ఏ పనిచేయాలన్నా వెంకన్నపై

# తెలంగాణ బహుజన నూతన ఉద్యమ రథ సారధులను కలిసిన డోర్నకల్ నియోజక వర్గ బహుజన్ సమాజ్ పార్టీ ఇంచార్జి




**మహబూబాబాద్ జిల్లా తెలుగు గళం న్యూస్**

తెలంగాణ లో బహుజన రాజ్యం లక్ష్యంగా భారత దేశ బహుజన ఉద్యమ రథసారథి జాతీయ అధ్యక్షులు,నాలుగు సార్లు ఉత్తర ప్రదేశ్ ముఖ్య మంత్రి, మాజీ రాజ్య సభ సభ్యురాలు ఆదరణీయ గౌరవీయురాలు బహెన్ కుమారి మాయావతి,జాతీయ సమన్వయ కర్త గా మాజీ ఉత్తర ప్రదేశ్ ఎమ్మెల్సీ అత్తార్ సింగ్ రావుని,అలాగే మాజీ బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గారిని సెంట్రల్ స్టేట్ కోఆర్డినేటర్ గా, అలాగే మాజీ డిప్యూటీ మేయర్ బడంగ్పేట్ ఇబ్రామ్ శేఖర్ ని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గా నియమించడం జరిగింది.ఉత్తరప్రదేశ్ లక్నో లో 27 వ తారీకున జరిగిన కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గా నూతనముగా నియామకం చేయబడిన ఇబ్రామ్ శేఖర్ గారు నిన్న అనగా 29 వ తారికున రాజీవ్ గాంధీ విమానశ్రయం కు రావడం జరిగింది.ఈ సందర్భమును పురస్కరించుకొని రాష్ట్ర నలుమూలల నుండి బహుజన్ సమాజ్ పార్టీ శ్రేణులు వేలాది గా తరలి వచి 500 పై చిలుకు కార్లతో దాదాపు 5 వేల మంది కార్య కర్తల తో ర్యాలీ గా వచ్చి రాష్ట్ర కార్యాలయం లో నేషనల్ కోఆర్డినేటర్, సెంట్రల్ స్టేట్ కోఆర్డినేటర్, స్టేట్ కోఆర్డినేటర్ లా ఆధ్వర్యం లో బాధ్యతలు స్వీకరించడం జరిగింది.ఈ సందర్భంగా డోర్నకల్ నియోజక వర్గం నుండి మహబూబాబాద్ జిల్లా మాజీ జిల్లా ఇంచార్జి విజయ్ కాంత్, జిల్లా జనరల్ సెక్రటరీ ఎడ్ల శ్రీను, మరియు డోర్నకల్ నియోజ్క వర్గ ఇంచార్జి పార్వతి రమేష్ నాయక్ ఆధ్వర్యం లో నియోజ్క వర్గ కార్యకర్తలు అధ్యక్షుల వారికి మరియు నూతన రథ సారధులకు శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రామ్ శేఖర్ డోర్నకల్ లో 2023 శాసన సభ ఎన్నికల్లో బీజేపీ కంటే మనకు ఎక్కువ ఓట్లు వచ్చాయి అని గుర్తు చేస్తూ ఈ సారి ఇంకా బాగా కష్టపడాలి అని రాష్ట్ర అధ్యక్షులు గా అలాగే రాష్ట్ర కమిటీ తరుపున పూర్తి సహకారం ఉంటుంది అని , రాబోయే రోజులలో డోర్నకల్ నియోజక వర్గం మహిళా నియోజక వర్గం అయ్యే అవకాశం ఉంది అని తెలయ చేశారు, అంతకు ముందు మీడియా సమావేశం లో నూతన అధ్యక్షులు ఇబ్రామ్ శేఖర్ తెలంగాణ లో బహుజన రాజ్యం స్థాపన కు మీరు ఇలాగే కష్టపడాలి అని, ఉత్తరప్రదేశ్ తరువాత ఆంధ్రప్రదేశ్ లో రాజ్యాధికారం రావాలి అని కలలు కన్న కాన్షీరామ్ కలను మన నాయకురాలు బహెన్ కుమారి మాయావతి నాయకత్వం లో సహకారం చేసుకుందాము అని తెలియ చేశారు,అలాగే ఈ ఉద్యమం తప్ప ఏ ఉద్యమము మన బహుజనుల తల రాతలను మార్చదు అని కేవలం బాబా సాహెబ్ అంబేద్కర్ ఇచిన ఓటు తో కాన్షీరామ్ చెప్పిన విధముగా వారి పని విధానంలో ఓట్లు మావి సీట్లు మీవా ఇక పై చెల్లదు ఇక పై చెల్లదు అనే నినాదం తో మనం ముందుకు సాగాలి అని చెప్పడము జరిగింది.ఈ సందర్భంగా ప్రతి ఊరి నుండి కేవలం 5 మంది బహుజన ఉద్యమ శ్రేయోభిలాషులను గుర్తించి వారికి ఉద్యమ కొరకు కావలసిన విషయంగా ఎడ్యుకేట్ చేసి, వారిని ఉద్యమం కొరకు, మన ప్రజల కొరకు సంఘర్షించే విధముగా తయారు చేసి వారిని వ్యవస్థీకరించి ఉద్యమాన్నీ బలోపేతం చేయాలి అని తెలియ చేశారు.తప్పకుండా 2028 లో బహుజన రాజ్యమును తెలంగాణ లో వస్తుంది అని హామీ ఇచ్చారు,ఈ కార్యక్రమం లో మరిపెడ మండల సెక్రటరీ నితిన్ నాయక్,మరిపెడ మండల ఇ సీ సభ్యులు రామ రావు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరతతో తన పత్తి పంట తానే పీకేసిన రైతు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

**తెలుగు గళం న్యూస్ పర్వతగిరి**

వరంగల్ జిల్లా ఆగస్టు 30 వర్ధన్నపేట నియోజకవర్గం పర్వతగిరి మండలం ఏబి తండా గ్రామపంచాయతీ పరిధిలోని ఉట్టి తండా కు చెందిన భూక్యా బాలు నాయక్ అనే రైతు తనకు ఉన్న భూమి లో పత్తి పంట సాగు చేస్తున్నారు గత నెల రోజులుగా యూరియా దొరకకపోవడంతో మనోవేదన గురై ఆత్మహత్య ప్రయత్నం చేయగా తన భార్య, గ్రామస్తులు కలిసి ఆపారు తన గోడు దయన్నకి తెలియాలని దయన్న రావాలని లేనిపక్షంలో తాను ఆత్మ హత్య చేసుకుంటానని అనగా ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు తక్షణమే రైతు వ్యవసాయ పంట వద్దకు వచ్చి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



ఈ సందర్భంగా దయాకర్ రావు మాట్లాడుతూ: వ్యవ్యసాయ క్షేత్రానికి కి వెళ్లి రైతు దీన స్థితి కి చలించి వరంగల్ కలెక్టర్ ఫోన్ చేసి రైతుల బాధలు తెలియజేసి తక్షణమే రైతులకు యూరియా ఇవ్వాల్సిందిగా కోరారు.ప్రజాపాలన అని ప్రజలని ఈ ప్రభుత్వం ప్రజలని రాక్షసులు గా వేదిస్తున్నారని కెసిఆర్ గారి హయాంలో రాజులుగా బ్రతికిన రైతులు ఈ రోజు యూరియా దొరకక తన పంటపొలాన్ని నాశనం చేసుకునే పరిస్థితి వచ్చింది. ఒకప్పుడు తెలంగాణ లో రైతు రాజ్యంగా ఒక వెలుగు వెలగగా నేడు రాక్షస రాజ్యం నడుస్తుంది.ఎరువుల సరఫరా లో అటు కేంద్రప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం ఫెయిల్ అయింది.నాడు కెసిఆర్ గారి హయాంలో 6 నెలల ముందే ఎరువులు నిలువ చేసి రైతులకు ఎరువుల కొరత లేకుండా చూసే వారు కానీ ఈ ప్రభుత్వానికి ముందు చూపులేక రైతులను ఆగం చేస్తున్నారు.రైతులకోసం నాడు కెసిఆర్ గారు కరెంట్ కోతలు లేకుండా, సాగునీరు సమస్యలు రాకుండా ఎరువుల కొరత లేకుండా చేస్తే ఈ ప్రభుత్వం రైతుల వసురుతీస్తుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి 25 కేజీల బియ్యం అందజేసిన రిపోర్టర్ అనిల్



**తెలుగు గళం ధర్మసాగర్ న్యూస్**

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామంలోని ఎస్సీ కాలనీ లో కందుకూరి రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగినది.ఈ విషయం తెలుసుకున్న రిపోర్టర్ గొల్లపల్లి అనిల్ తన వంతు సహాయంగా 25 కేజీల బియ్యం రాజయ్య కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పెద్ది శ్రీనివాస్, రిటైర్డ్ టీచర్ ముంజ వెంకట్రాజ్యం గౌడ్, పురుషుల సంఘం అధ్యక్షుడు గై రవీందర్, పెద్దమనుషులు ప్రభాకర్, కోర్నెలు, వెంకటస్వామి, రవి, శ్రీను, వెంకట్, గ్రామ యువకులు విజేందర్,అజయ్, దయాకర్, రాజేష్, భరత్,రవి,లక్ష్మణ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజయ్య కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేసిన మాజీ ఎంపిటిసి పెద్ది శ్రీనివాస్



**తెలుగు గళం ధర్మసాగర్ న్యూస్**

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామంలోని ఎస్సీ కాలనీ లో కందుకూరి రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగినది.ఈ విషయం తెలుసుకున్న కందుకూరి ప్రభాకర్ (ఎక్సైజ్ ఆఫీసర్ ) తన వంతు సహాయంగా 25 కేజీల బియ్యం రాజయ్య కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పెద్ది శ్రీనివాస్, రిటైర్డ్ టీచర్ ముంజ వెంకట్రాజ్యం గౌడ్, పురుషుల సంఘం అధ్యక్షుడు గై రవీందర్, పెద్దమనుషులు ప్రభాకర్, కోర్నెలు, వెంకటస్వామి, రవి, శ్రీను, వెంకట్, గ్రామ యువకులు విజేందర్,అజయ్, దయాకర్, రాజేష్, భరత్,రవి,లక్ష్మణ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# 8.5 లక్షలు దాటిన కొత్త ఓటర్ల ఫారాలు




ఎస్ఐఆర్ ప్రక్రియలో కొత్త ఓటర్లు చేరిక రోజురోజుకీ పెరిగింది. రోజులవారీగా పరిశీలిస్తే.. ఆగస్టు 22 నాటికి 2,63,257 ఇసి 6 ఫారంలు అందుకుంది. ఇక ఆగస్టు 23 నాటికి 2,83,042కి పెరిగింది. ఆగస్టు 24కి 3,28,847, ఆగస్టు 25కి 3,79,692, ఆగస్టు 26కి 4,33,214కి పెరిగింది. ఇక 27, 28 తేదీల్లో వీటి సంఖ్య రెండింతలు పెరిగింది. ఆగస్టు 27వ తేదీ 6,35,124, ఆగస్టు 28వ తేదీ 8,51,788కి చేరింది. ఈ ఫారాలు 18 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయసుగల వ్యక్తుల నుంచే వచ్చాయి. అయితే బూత్ లెవల్ ఏజెంట్ల ద్వారా స్వీకరించిన ఫారాలు తక్కువ సంఖ్యలోనే ఉన్నాయి. మొత్తం 8,51,788 ఫారాలలో ఆగస్టు 28 నాటికి 37,050 మాత్రమే ప్రాసెస్ అయ్యాయి. ఎస్ఐఆర్ ముగింపు గడువు సెప్టెంబర్ 1తో ముగియనుంది. ఈ గడువు కొద్దిరోజుల ముందే ఓటర్ల నమోదు ఇంత భారీ సంఖ్యలో పెరగడం గమనార్హం.

రాజకీయ పార్టీల నుంచి తగ్గిన క్లెయిమ్‌లు

ఎస్ఐఆర్ ప్రక్రియపై రాజకీయ పార్టీల నుంచి క్లెయిమ్‌లు చాలా తక్కువ సంఖ్యలోనే నమోదయ్యాయి. 1.6 లక్షల బూత్ లెవల్ ఏజెంట్స్ ఉన్నప్పటికీ ఆగస్టు 21 నాటికి రాజకీయ పార్టీల నుంచి క్లెయిమ్‌లు లేవు. అయితే ఆగస్టు 28 నాటికి 82 క్లెయిమ్‌లు దాఖలయ్యాయి. వీటిలో 79 కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్టు %-% లెనినిస్టు) లిబరేషన్, మూడు రాష్ట్రీయ జనతాదళ్ నుంచి నమోదయ్యాయి.

# కాంగ్రెస్ ద్వేషపూరిత పార్టీ-బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్

**తెలుగు గళం న్యూస్ వరంగల్**




ప్రధాని నరేంద్ర మోదీ మరియు ఆయన తల్లిపై కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన అవమానకర వ్యాఖ్యలు సిగ్గుచేటని వరంగల్ బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ తీవ్రంగా ఖండించారు.శనివారం మహిళా మోర్చా ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దహనం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..గంట రవికుమార్-కాంగ్రెస్ పార్టీకి విలువలంటూ లేవని,అది ద్వేషపూరిత పార్టీ అని,విద్వేషం వెదజల్లడమే రాహుల్ గాంధీ స్వభావమని విమర్శించారు.బీహార్‌లో జరిగిన కార్యక్రమంలో మోదీ,ఆయన తల్లిపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినా రాహుల్ గాంధీ ఖండించకపోవడం ఆయన విష సంస్కృతికి నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు.విదేశీ సంస్కృతిలో పెరిగిన రాహుల్ గాంధీకి తల్లి విలువలు ఏమిటో తెలియవని ఘాటుగా వ్యాఖ్యానించారు."రాజకీయాలకు సంబంధం లేని ఓ ఆదర్శ తల్లిని ఓట్ల కోసం లాగిపెట్టడం కాంగ్రెస్ పార్టీ దిగజారుడు తత్వానికి నిదర్శనం.జరిగిన దానికి బాధ్యత వహిస్తూ రాహుల్ గాంధీ వెంటనే ప్రధాని మోదీ,ఆయన తల్లికి క్షమాపణ చెప్పాలి"అని డిమాండ్ చేశారు.దేశ అభివృద్ధి,ప్రజా సంక్షేమమే బీజేపీ లక్ష్యమని,దిగజారుడు వ్యాఖ్యలతో కాంగ్రెస్ ఓట్లు తెచ్చుకోలేదని రవికుమార్ స్పష్టం చేశారు.రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెబుతారని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా అధ్యక్షురాలు కాను శిల్పా,రాష్ట్ర,జిల్లా బీజేపీ నాయకులు,పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన ముప్పారం గ్రామ బిఆర్ఎస్ పార్టీ

**తెలుగు గళం ధర్మసాగర్ న్యూస్**



హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామంలోని బిఆర్ఎస్ మహారాజ్ సంఘం అధ్యక్షుడు కందుకూరి శ్రీనివాస్ తండ్రి రాజయ్య అనారోగ్య కారణం చేత ఇటీవల మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ గ్రామ నాయకులైన గ్రామ శాఖ అధ్యక్షుడు బూర రమేష్,మాజీ ఎంపీటీసీ మేకల విజయ్ కుమార్,మాజి ఉప సర్పంచ్ అన్నం విమల- లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షుడు గోనెల మొగిలి, సీనియర్ నాయకుడు ముంజ రమేష్, యూత్ అధ్యక్షుడు బండి రాజు, మాజీ వార్డ్ మెంబర్ కందుకూరి రత్నం, కందుకూరి రాజు, ఎండి రజాకు ల అందరి సహకారంతో 8000/- వేల రూపాయలు శ్రీనివాస్ కు అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మహారాజ్ సంఘం ఉపాధ్యక్షుడు దయాకర్,కార్యదర్శి సాంబరాజు,బొంగు శేఖర్,కందుకూరి వెంకటస్వామి లు పాల్గొన్నారు.

# మహిళల భద్రతలో మేటి విశాఖ, ముంబయి !

మహిళలకు భద్రత లోపించిన నగరాల విషయానికి వస్తే%ా% పాట్నా, జైపూర్ వంటివి చాలా పేలవమైన పనితీరును ప్రదర్శించాయి. వ్యవస్థాగతమైన స్పందనల విషయంలో బలహీనంగా వుండడం, పితృస్వామ్య ధోరణులు ప్రబలంగా వుండడం, పట్టణ మౌలిక సదుపాయాల్లో అంతరాయాలు వంటివి కనిపిస్తున్నాయి. మొత్తమ్మీద, ప్రతి పది మంది మహిళల్లో ఆరుగురు తమ నగరాల్లో సురక్షితంగానే వున్నామని అభిప్రాయపడ్డారు. 40శాతం మంది తాము భద్రతగా లేమని చెప్పారు. రాత్రి వేళల్లో ముఖ్యంగా ప్రభుత్వ రవాణా మార్గాల్లో, వినోద ప్రదేశాల వద్ద భద్రతకు సంబంధించిన అవగాహనలో తీవ్రమైన తగ్గుదల వుందని అధ్యయనంలో వెల్లడైంది. విద్యా సంస్థలు ముఖ్యంగా పగటిపూట 86శాతం మేరకు సురక్షితంగానే వున్నాయి. రాత్రి వేళల్లో లేదా కేంపస్‌కు వెలుపల భద్రత బాగా క్షీణించింది. తాము పని చేస్తున్న ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నివారణ విధానం (పిఓఎస్‌హెచ్ పాలసీ) వుందో లేదో దాదాపు 45శాతం మందికి తెలియదు. భద్రతకు సంబంధించి ఏమైనా ఫిర్యాదులు వస్తే వాటిపై అధికారులు సమర్ధవంతంగా వ్యవహరిస్తారన్న నమ్మకమైతే వుందని కేవలం నాలుగోవంతు మంది మహిళలే చెప్పారు. ప్రస్తుత భద్రతా చర్యలు కొంతవరకు బానే వున్నాయని 69శాతం మంది చెప్పారు. చాలా లోపాలు, వైఫల్యాలు వున్నాయని 30శాతం మందికి పైగా చెప్పారు. పొరుగు వారినుండి ఎదురయ్యే వేధింపులు 38శాతం కాగా, ప్రజా రవాణాలో 29శాతం మేరకు వేధింపులు తలెత్తుతున్నాయి. ప్రతి ముగ్గురిలో ఒక్కరే వీటిపై నోరు విప్పుతున్నారు. అందువల్ల నేరాలకు సంబంధించిన అధికార డేటా వల్ల మహిళల వాస్తవ జీవన పరిస్థితులు తెలియవని నివేదిక స్పష్టం చేసింది.నివేదికను విడుదల చేస్తూ జాతీయ మహిళా ఛైర్‌పర్సన్ విజయ రహత్కర్, భద్రతను కేవలం శాంతి భద్రతల అంశంగా చూడలేమని అది మహిళల జీవితంలోని ప్రతీ అంశాన్ని ప్రభావితం చేస్తుందని అన్నారు. ఒక మహిళ విద్య, ఆరోగ్యం, పని అవకాశాలు, లేదా స్వేచ్ఛగా రాకపోకలు ఇవన్నీ మార్పు చెందుతాయన్నారు. భారత్ సర్వతోముఖంగా అభివృద్ధి చెందాలంటే మహిళలకు సురక్షితమైన, భద్రత కలిగిన వాతావరణం నెలకొని వుండడం అత్యంత కీలకమని వ్యాఖ్యానించారు. మహిళల భద్రత నాలుగు కోణాల్లో %-% భౌతిక, మానసిక, ఆర్థిక, డిజిటల్ రూపంలో %-% వుంటుందని చెప్పారు. మహిళల భద్రత విషయంలో సమాజానికి కూడా బృహత్తర బాధ్యత వుంటుందని, సమాజం కూడా అది గుర్తించాలని అన్నారు.

# ఒకే కుటుంబం ఒకే వార్డులో ఉండే విధంగా ఓట్ల సవరణ చేయాలి- సీపీఐ-సీపీఎం

**తెలుగు గళం న్యూస్ జఫర్గడ్,ఆగస్టు 30**



జాఫర్గడ్ మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో శనివారం జరిగిన ఎన్నికల సంబంధిత సమావేశంలో సీపీఐ,సీపీఎం పార్టీ నాయకులు పలు డిమాండ్లు చేశారు.ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి జువారి రమేష్,సీపీఎం మండల కార్యవర్గ సభ్యుడు కటా సుధాకర్ మాట్లాడుతూ..గ్రామాల్లో జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణలో తీవ్ర లోపాలు ఉన్నాయని పేర్కొన్నారు.ఒకే కుటుంబానికి చెందిన సభ్యులు ఒకే వార్డులో ఉండాల్సిన సందర్భంలో వారిని వేర్వేరు వార్డుల్లో చేర్చడం జరుగుతోందని విమర్శించారు.సాంకేతికంగా ముందున్న రాష్ట్రంలో ఇలాంటి తప్పులు జరగడం విచారకరమని,అధికారులు తమ బాధ్యతను నిర్వర్తించడంలో విఫలమవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఇలాంటి లోపాలు ఓటర్లకు ఇబ్బందులు కలిగించే అవకాశం ఉందని హెచ్చరించారు.ఓటర్ల జాబితా సవరణలో ఉన్న తప్పులను వెంటనే సరిచేసి,ఒకే కుటుంబ సభ్యులు ఒకే వార్డులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వారు ఎంపిడిఓకి వినతి పత్రం అందించారు.

# అశాస్త్రీయంగా వార్డుల విభజన

- **అధికార పార్టీకి లాభం చేకూర్చేలా అధికారుల పనితీరు,**
- **గత రెండు సంవత్సరాల క్రితం చనిపోయిన వారిని సైతం ఓటర్ లిస్ట్ నుండి తొలగించని అధికారులు,**
- **ఒకే వార్డులో ఒకే వ్యక్తికి రెండు ఓట్లు,**

**తెలుగు గళం న్యూస్ వర్ధన్నపేట**



వరంగల్ జిల్లా ఆగస్టు 30 వర్ధన్నపేట మండలంలోని కడారి గూడెం గ్రామంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి' కుందూరు మహేందర్ రెడ్డి. మీడియాతో మాట్లాడుతూ" స్థానిక సంస్థలతో ఎన్నికల్లో అధికార పార్టీ గెలుపు కోసం వార్డుల విభజన అశాస్త్రీయంగా చేపట్టి అధికారుల మీద ఒత్తిడి తెచ్చి అడ్డదారిలో గెలవాలని కాంగ్రెస్ పార్టీ యోచిస్తుందని గత ఆరు నెలలుగా ఓటర్ లిస్ట్ సవరణలో ఎన్నోసార్లు అధికారులు మీటింగులు పెట్టి సవరణలు చేస్తున్నామని అటువంటివి ఏమి చేయకుండా పార్లమెంట్ ఎలక్షన్ లో ఉన్నటువంటి ఓటర్ లిస్ట్ ఆధారంగా వార్డుల విభజన చేయడం చాలా విడ్డూరంగా ఉంది అని గత రెండు సంవత్సరాల క్రితం చనిపోయిన వారిని కూడా ఓటర్ లిస్టులో అలాగే ఉంచారని ఒకే వ్యక్తికి ఒకే వారిలో రెండు ఓట్లు ఉన్నాయని వాటిని కూడా సవరణ చేయకుండా ఓటర్ లిస్టును విడుదల చేయడం అధికారుల పనితీరుకు అద్దం పడుతుందని అన్నారు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని తప్పు ఒప్పులను సరిదిద్దుకొని క్రమ పద్ధతిలో విభజన చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జడ సతీష్, మడత రాజేష్, గోరుకంటి అనిల్, పాల్గొన్నారు.



# ఖైరతాబాద్ మహా గణేష్ ని దర్శించుకున్న బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు నగేష్ ముదిరాజ్



**తెలుగు గళం న్యూస్**

ఖైరతాబాద్ మహా గణేష్ ని దర్శించుకున్న బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు నగేష్ ముదిరాజ్ . ఈ సందర్భంగా ఆయన తెలంగాణ రాష్ట్ర లో పంటలు బాగా పండి రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని గణేశ్ మహారాజ్ ని కోరుకున్నారు. అలాగే ఈ రాష్ట్రం లో వరదలు తగ్గు ముఖం పట్టి, ప్రజలకు ఏ విధమైన వ్యాధులు రాకుండా చూడాలని గణపతిని కోరుకున్నారు.



# 'అగ్రసీమ'గా రాయలసీమ

బుల్లెట్‌లా దూసుకెళతానని, పవిత్రమైన సంకల్పం ఉంటే జయప్రదమవుతుందని అన్నారు. 2014-19లో రాయలసీమ ప్రాజెక్టులకు 12,500 కోట్లు ఖర్చు చేశామని, వైసిపి పాలనలో కేవలం రెండు వేల కోట్లు ఖర్చు చేశారని వివరించారు. గేట్లతో సెట్టింగ్ వేసి నీళ్లు కూడా బయట నుంచి తీసుకొచ్చి నాటకాలాడిన ఘటనలు, విమానం ఎక్కేలోపే నీళ్లన్నీ ఇంకిపోయిన పరిస్థితులను చూశామని అన్నారు. అసత్యాలు చెప్పడంలో వైసిపి దిట్టని విమర్శించారు. ప్రతి చెరువుకూ నీళ్లిచ్చే బాధ్యత తనదని, పలమనేరు, కుప్పం నియోజకవర్గాల్లో 110 చెరువులకు నీళ్లిచ్చే అవకాశం ఉందని అన్నారు. హంద్రీనీవా ఫేజ్-1, ఫేజ్-2 వల్ల ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు వస్తుందని, 33 లక్షల మందికి తాగునీరు అందుబాటులో ఉంటుందని తెలిపారు. పరిశ్రమలకూ నీళ్లిస్తామన్నారు. కర్నూలులో కృష్ణగిరి, పత్తికొండ రిజర్వాయర్లకు, అనంతపురంలో జీడిపల్లి రిజర్వాయర్‌కు, పెన్నాఅహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు నాలుగు టిఎంసిల నీళ్లు నింపామన్నారు. ఇవాళ కుప్పానికి నీళ్లచ్చాయని, రాబోయే ఏడాదికి హంద్రీనీవా ద్వారా చిత్తూరుకూ నీళ్లిచ్చే బాధ్యత తనదని ప్రకటించారు. పోలవరం, బనకచర్ల పూర్తయి వంశధార నుంచి పెన్నా నది వరకూ అనుసంధానం చేయగలిగితే కరువు అనేది ఉండదన్నారు. నదుల అనుసంధానం ఉపయోగాన్ని తెలంగాణా నేతలు తెలుసుకోవాలని సూచించారు. వైసిపి విషవృక్షంగా తయారైందని, ఏ మంచి పని చేస్తున్నా అడ్డుకునేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. 2027 నాటికి పోలవరం పూర్తి చేస్తామన్నారు. రాష్ట్రంలో రోడ్లు, ఎయిర్ పోర్టులకు ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు.

## 'స్త్రీశక్తి' వల్ల ఆటో డ్రైవర్లకు నష్టం రాదు

జలహారతికి హాజరైన చంద్రబాబు కుప్పం బ్రాంచి కెనాల్ వరకూ 'స్త్రీశక్తి' బస్సు ఎక్కి సందడి చేశారు. మహిళలు, రైతులతో సంభాషించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీశక్తి పథకం వల్ల ఆటో డ్రైవర్లకు ఎలాంటి నష్టమూ రాదన్నారు. ఆటో డ్రైవర్ల సంక్షేమం గురించి ఆలోచన చేస్తున్నామని తెలిపారు. మేనిఫెస్టోలో చెప్పిన అంశాలను అమలు చేసి ఆదుకుంటామన్నారు. మెగా డిఎస్‌సి ద్వారా టీచర్ పోస్టులు భర్తీ చేస్తున్నామని, కుప్పం నుంచి 50 మంది టీచర్లు ఎంపికయ్యారని తెలిపారు. కుప్పం నియోజకవర్గానికి ఒకప్పుడు టీచర్లే వచ్చేవారు కాదని, ట్రాన్స్‌ఫర్లు చేయించుకుని వెళ్లిపోయేవారని, ఇప్పుడు కుప్పం యువతీయువకులే టీచర్లయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఎంఎల్‌సి శ్రీకాంత్, పలమనేరు ఎంఎల్‌ఎ అమరనాథరెడ్డి తదితరులు పాల్గన్నారు.

## ముప్పారం గ్రామ ఆటో యూనియన్ అధ్యక్షుడిగా తాళ్లపల్లి విజయ్



**తెలుగు గళం ధర్మసాగర్ న్యూస్**

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని ముప్పారం గ్రామంలో ఆటో యూనియన్ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో తాళ్లపల్లి విజయ్ నూతన అధ్యక్షునిగా ఎన్నుకోబడ్డారు. ఉపాధ్యక్షుడిగా సులుగురి రాజు , క్యాషియర్‌గా కాసగోని యాకయ్య, కార్యదర్శిగా సులుగూరి రమేష్ బాధ్యతలు స్వీకరించారు. అలాగే ఆటో యూనియన్ సీనియర్ నాయకులు కోతి సుధాకర్, గోల్లపల్లి రమేష్, బోనగాని నరసింహస్వామి సమక్షంలో గ్రామంలోని ఆటో డ్రైవర్ల సర్వసమ్మతితో ఈ ఎన్నికలు పూర్తయ్యాయి. కొత్తగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని, అందరూ ఐక్యంగా ముందుకు సాగేందుకు కృషి చేస్తామని తెలిపారు.



## ఘనంగా గణేష్ నిమజ్జనం



**మహబూబాబాద్ జిల్లా తెలుగు గళం న్యూస్**

మరిపెడ మండల పోలీస్ స్టేషన్లో ప్రతిష్టించిన వినాయక విగ్రహానికి మూడు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి వినాయక స్వామికి ప్రత్యేక పూజలు చేశారు, అందరూ సుఖ సంతోషాలతో రైతులు పాడిపంటలతో అభివృద్ధి పథంలో నడవాలని ఆ స్వామి వారిని వేడుకున్నారు అనంతరం ప్రసాద వితరణ చేశారు,శనివారం నిమజ్జన కార్యక్రమం చేశారు, ఈ కార్యక్రమంలో సిఐ రాజ్ కుమార్ గౌడ్, ఎస్సై బి సతీష్ గౌడ్,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మా భూమిని కాపాడండి అంటూ భూయజమానులు



**తెలుగు గళం న్యూస్, పరకాల, ఆగస్టు 30.**

పరకాల పట్టణంలోని దామర చెరువు సమీపంలో గల తమకు చెందిన భూమిని ఆక్రమణ గురికాకుండా చూడాలని ఆ భూమి యజమానులు సంబంధిత అధికారులను కోరారు. శనివారం నేరెళ్ల రమేష్ అతని కుటుంబ సభ్యులు విలేకరులతో కలిసి మాట్లాడారు. మాదారం శివారులోని సర్వేనెంబర్ 609 లోగల ఎకరం 19 గంటల భూమి నేరెళ్ళ నర్సయ్య అనే వ్యక్తి పేరును పట్టా ఉందని వారు తెలిపారు. 1963 నుండి మొదలుకొని ఇప్పటివరకు తమ ఆధీనంలోనే ఆ భూమి ఉందని దాన్ని వీఆర్ఏ వీఆర్వోలు తమకు చెందిన భూమిగా ప్రచారం చేసుకుంటున్నారని ఆరోపించారు. ఈ భూమిని ఎవరు కొనడం గాని అమ్మడం గాని చేయవద్దని కోరారు. ఆ భూమికి సంబంధించిన ఆధారాలు అన్నీ తమ వద్ద ఉన్నాయని రెవెన్యూ అధికారులు పోలీసు అధికారులు తమకు సహకరించి తమ భూమిని తమకు చెందే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేరెళ్ల రమేష్ తో పాటు నేరెళ్ల నరసయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుని వద్ద అన్నదాన కార్యక్రమం తో పాటు కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలు



**తెలుగళ్ న్యూస్ అయినవోలు**

హనుమకొండ జిల్లా అయినవోలు మండల కేంద్రంలో పల్ల కొండ రజిని రమేష్ కుటుంబ సభ్యులు తరపున బరోడా బ్యాంక్ వద్దగల గణనాధుని వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో గణపతి పూజలు చేసి కుంకుమ పూజ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## రేగొండ మండల కేంద్రంలో ఘనంగా కీర్తి రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**తెలుగు గళం న్యూస్ జయశంకర్ భూపాలపల్లి రేగొండ**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రంలోని బిజెపి మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి చందుపట్ల కీర్తిరెడ్డి పుట్టినరోజు వేడుకలను జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిశిదర్ రెడ్డి హాజరై పుట్టినరోజు కేకును కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ ఈ నియోజకవర్గ ఇన్చార్జ్ చందుపట్ల కీర్తి రెడ్డి ఆయురారోగ్యాలతో సంతోషంతో ఉంటూ రాజకీయాల్లో ముందంజలో నడవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా ప్రధాన కార్యదర్శి పెండెల రాజు, జిల్లా నాయకులు మెతుకుపెల్లి బుచ్చిరెడ్డి, గన్ రెడ్డి లింగారెడ్డి,మండల ప్రధాన కార్యదర్శులు దయ్యాల కిరణ్, తూర్పటి మల్లేష్,మండల ఉపాధ్యక్షులు శివకృష్ణ, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు గలీఫ్, బీజేవైఎం జిల్లా నాయకులు గుర్రం రమేష్, మత శంకర్,కొడగాని రాకేష్,బానోతు రాజేందర్ ముషీకే నరేందర్,సాదు దేవేందర్,విక్రమ్,చల్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందుతున్న మహమ్మద్ గౌస్ కి శాలువాతో సన్మానం చేసిన ఎస్ఎఫ్ఐ నాయకులు



**తెలుగు గళం న్యూస్, పరకాల, ఆగస్టు 30.**

పరకాల పట్టణంలోని ప్రభుత్వ గౌట్ హై స్కూల్ ప్రిన్సిపల్ గౌస్

పదవి విరమణ పొందుతున్న సందర్భంగా వారికి సన్మానం చేయడం జరిగింది ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కళ్యాణ్ మాట్లాడుతూ గౌట్ హైస్కూల్విద్యార్థుల సంఖ్య పెంచడం కోసం వారు సొంతగా డబ్బు ఖర్చు పెట్టి ఆటోల సైతం వివిధ గ్రామాలకు పంపి విద్యార్థులకు విద్యను అందించారు అంతే కాకుండా ఆ స్కూల్లో ఉన్న టీచర్స్ ముందుకు రావడం జరిగింది. విద్యార్థులు చదువుకుంటే ఉన్నత స్థాయికి వెళ్తారనే లక్ష్యంతో స్కూల్లో ఉన్న ప్రతి టీచర్ విద్యార్థులకు చదువు అందే విధంగా చేస్తున్నారు స్కూల్లో ఉన్న పిల్లలు సార్ పదవి విరమణ అవుతుంటే విద్యార్థులు బాధకు గురయ్యారు. ఇలాంటి సార్ దొరకడం మాకు అదృష్టం మీ మాటలు విని మేము చాలా నేర్చుకున్నామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్ ఎస్ఎఫ్ఐ నాయకులు మహేష్ విజయ్ సందీప్ పాల్గొన్నారు.

## కట్ర్యాల గ్రామంలో మృతుల కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్



**తెలుగు గళం న్యూస్ వర్ధన్నపేట**

వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గంలోని కట్ర్యాల గ్రామంలో నాంపల్లి కుమారస్వామి మరియు సుల్తాన్ సమ్మయ్య వీరిద్దరూ అనారోగ్యంతో మృతి చెందగ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కో ఆర్డినేటర్ రాయపురం సాంబయ్య మృత దేహాలను సందర్శించి పూల మాలలు వేసి నివాళులు అర్పించినారు కుటుంబ సభ్యులకు చెప్పారు. ఈ కార్యక్రమం లో కమ్మగాని ప్రభాకర్ గౌడ్,గ్రామ పార్టీ అధ్యక్షులు బండారి సతీష్, గౌడ్ మైనారిటీ మండల అధ్యక్షులు ఎండీ అక్బర్, రవీందర్ రెడ్డి, శ్రీ ఫాద సతీష్, మండల బీసీ సెల్ అధ్యక్షులు నాంపల్లి రవీందర్. మల్లు నాయక్. మాజీ ఎంపీటీసీ దుర్గమ్మ. మాజీ సర్పంచ్ పోచమ్మ. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు దశదినకర్మకు హాజరైన కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్



**తెలుగు గళం న్యూస్ అయినవోలు**

హనుమకొండ జిల్లా అయినవోలు మండలంలోని కొండపర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు బుర్ర రాంబాబు ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందినారు ఎమ్మెల్యే ఆదేశం మేరకు కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ రాయపురం సాంబయ్య దశదినకర్మలో పాల్గొని, కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సమ్మెట మహేందర్ గౌడ్ గ్రామ పార్టీ అధ్యక్షులు గద్దల సుమన్, మాజీ జెడ్పిటిసి పోలేపల్లి బుచ్చిరెడ్డి, బుర్రకబీర్దాస్, వి కమలాకర్ రెడ్డి, నారాయణరెడ్డి,సుమన్ సత్తిరెడ్డి, తదితర సీనియర్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ సేవా భావం కలిగి ఉండాలి..

- **హ్యూమన్ రైట్స్ ఫౌండర్ , జాతీయ అధ్యక్షులు బొడ్డపాటి దాసు..**
- **తల్లాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడిపల్లి నారాయణ..**
- **20 మంది నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ..**




**తల్లాడ గళం న్యూస్**

తల్లాడ: సమాజంలో ప్రతి ఒక్కరు సేవా భావంతో ఉండాలని హ్యూమన్ రైట్స్ నేషనల్ ప్రెసిడెంట్, ఫౌండర్ బొడ్డపాటి దాసు, తల్లాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడిపల్లి నారాయణ అన్నారు. శనివారం తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామంలో హ్యూమన్ రైట్స్ స్టేట్ ప్రెసిడెంట్ తెళ్ళూరి చిన్న ఏసు కుమార్తె తేజశ్రీ పుట్టినరోజు సందర్భంగా ముఖ్యఅతిథి తల్లాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడిపల్లి నారాయణ విచ్చేసి 20 మంది వృద్ధులు,దివ్యాంగులు,నిరుపేదలకు వితరణ చేసిన దుప్పట్లను హ్యూమన్ రైట్స్, తల్లాడ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. 22 సంవత్సరాలుగా తేజశ్రీ పుట్టినరోజు సందర్భంగా నిరుపేదలకు సేవలందించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మోదుగు జయరాజు, గౌరవాధ్యక్షులు ఎండి ముస్తఫా, గౌరవ సలహాదారు మునుకూరి అప్పిరెడ్డి, హ్యూమన్ రైట్స్ నేషనల్ ఉమెన్స్ వింగ్ యనముల రుక్మిణి, తేళ్లూరి నాగమణి, ఎస్ న్యూస్ శ్రీను వాసరావు, లాజరు,,భాను , నరసింహారావు,తదితరులు పాల్గొన్నారు..

## సాయి నగర్ కాలనీలో అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీఐ క్రాంతి కుమార్.

**తెలుగు గళం న్యూస్, పరకాల, ఆగస్టు 30.**



పరకాల పట్టణంలోని సాయి నగర్ కాలనీలో గణేష్ ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన గణపతిని దర్శించుకుని పూజలో పాల్గొని కొబ్బరికాయ కొట్టిన పరకాల సీఐ మరియు ఎస్ఐలు. నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై అన్న ప్రసాదమును ప్రారంభించిన పరకాల సిఐ క్రాంతి కుమార్, ఎస్సై రమేష్, ఎస్సై విటల్ . ఈ సందర్భంగా మాట్లాడుతూ భక్తి భావంతో వినాయకుని సేవలో కులమత బేధాలు లేకుండా ఐకమత్యంతో కలిసి ఉండి ఇలాంటి పూజలు చేసుకోవడం ఎంతో సంతోషం అన్నారు . ఇలాంటి కార్యక్రమాలు చేయడం వల్ల ప్రజల మధ్య అనుబంధాలు, అనురాగాలు పెరిగి ఒకే కుటుంబం మాదిరిగా ఉంటారన్నారు . ఈ కార్యక్రమానికి అతిథిగా ఆహ్వానించినందుకు గణపతి ఉత్సవ కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

## ఇల్లు లేని పేదలకు ఇళ్లు నిర్మించాలి నలిగంటి రత్నమాల,సిపిఎం



**తెలుగు గళం న్యూస్ వరంగల్,ఆగస్టు 30**

వరంగల్ 42వ డివిజన్ రంగశాయిపేట దళితవాడలో శనివారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సర్వే కార్యక్రమం జరిగింది. రంగశాయిపేట శాఖ కార్యదర్శి ఉసిల్ల కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఖిలావరంగల్ ఏరియా కార్యదర్శి,సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు నలిగంటి రత్నమాల ముఖ్య అతిథిగా పాల్గొని సర్వే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...దళితవాడలో ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టి ఇవ్వాలని ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి. వృద్ధాప్య పెన్షన్,సీసీ రోడ్లు,డ్రైనేజ్ వ్యవస్థల పరిస్థితి అధ్వానంగా ఉంది. వరుసగా కురుస్తున్న వర్షాల వల్ల ఇళ్లలోకి నీళ్లు చేరి గోడలు కూలిపోతున్నాయి. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యలను ప్రభుత్వం అత్యవసరంగా పరిష్కరించాలి"అని డిమాండ్ చేశారు. అలాగే సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్ కి వినతిపత్రం అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా కమిటీ సభ్యుడు ఆవుల ఉదయ్,మన్నూరి జ్యోతి,శాఖ సభ్యులు నరుకుడి బాబు, మచ్చ శ్యామ్,మచ్చ రాజశేఖర్, రుద్రారపు ఎలిషా,చాగంటి విజయ,మచ్చ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితాపై అభ్యంతరాలు తెలపండి

- **మరిపెడ ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి**
- **ఎంపీడీఓ కార్యాలయంలో అఖిల పక్ష సమావేశం**



**మహబూబాబాద్ జిల్లా తెలుగు గళం న్యూస్**

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని 48 గ్రామ పంచాయతీల్లోని ఓటర్ జాబితా,పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలు ఉంటే చెప్పాలని మరిపెడ ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి అన్నారు. శనివారం మరిపెడ ఎంపీడీఓ కార్యాలయం సమావేశ హాలులో అఖిల పక్ష నాయకులు,అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు,మరిపెడ మండలంలోని 48 గ్రామ పంచాయతీల్లోని 396 వార్డులు, 46,479 ఓటర్లతో డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ఈ నెల 28న విడుదల చేసినట్లు తెలిపారు. మండలంలోని గ్రామ పంచాయతీల వారిగా డ్రాఫ్ట్ ఓటర్ జాబితా తయారు చేశామని,రాజకీయల నాయకుల ప్రతినిధులు, ప్రజలు ఈ జాబితా పరిశీలించి అభ్యంతరాలు ఉంటే ఈ నెల 31లోపు తెలియజేయాలని ఎంపీడీఓ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి. గుగులోతు రవి నాయక్, సురేష్,సీపీఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ గౌడ్,సీపీఎం నాయకులు బోడపట్ల రాజశేఖర్ గౌడ్,వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్టేషన్‌ఘనపూర్‌లో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం



**తెలుగు గళం న్యూస్ స్టేషన్‌ఘనపూర్,ఆగస్టు 30**

ప్రధాని నరేంద్ర మోడీ తల్లిపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ బీజేపీ కార్యకర్తలు శనివారం స్టేషన్‌ఘనపూర్‌లో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి ఐలోని అంజి రెడ్డి హాజరై మాట్లాడుతూ..ప్రజాక్షేత్రంలో ఎదుర్కొనే ధైర్యం లేక కాంగ్రెస్ వ్యక్తిగత దూషణలకు దిగడం సిగ్గుచేటు అని అన్నారు. రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలని,లేకుంటే ఆందోళనను తీవ్రతరం చేసి కాంగ్రెస్ నాయకులను ప్రజల్లో తిరగనీయమని హెచ్చరించారు. దహనానంతరం పోలీసులు బీజేపీ కార్యకర్తలను అరెస్టు చేశారు. కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ కో-కన్వీనర్ ఇనుగాల యుగేందర్ రెడ్డి,దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు రడపాక ప్రదీప్,బీజేవైఎం రాష్ట్ర నాయకులు కొలనుపాక శరత్‌కుమార్,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు ఆరోగ్యానికి ఎంతో మేలు ప్రతి ఒక్కరూ ఆటలలో పాల్గొనాలి-నల్గొండ డి.ఎస్.పి శివరామిరెడ్డి



**తెలుగు గళం న్యూస్ నల్గొండ**

క్రీడలు ఆరోగ్యానికి ఎంతో మేలు ప్రతి ఒక్కరూ ఆటలలో పాల్గొనండి అని జిల్లా డి.ఎన్.పి శివరామిరెడ్డి పిలుపునిచ్చారు. నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా జిల్లా క్రీడల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మేకల అభినవ్ అవుట్‌డోర్ స్టేడియంలో నిర్వహించిన రన్నింగ్ పోటీల విజేతలకు డి.ఎన్.పి శివరామిరెడ్డి తన కార్యాలయంలో బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..శారీరక శ్రమనే ఆరోగ్యానికి మూలం అని,ఆరోగ్యమే మహాభాగ్యం కాబట్టి ప్రతి ఒక్కరూ ఆటలలో పాల్గొని నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. జిల్లా క్రీడలు %డ% యువజన శాఖ నిర్వహిస్తున్న పోటీలు అభినందనీయమని ఆయన ప్రశంసించారు. జిల్లా కేంద్రంలోని అవుట్‌డోర్,ఇండోర్ స్టేడియాలు ప్రజలకు సౌకర్యవంతంగా ఉండటంతో అందరూ వాటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా క్రీడల అధికారి ఎం.డి. యాకూబ్ అలీ మాట్లాడుతూ..విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక శిక్షణ ఇచ్చి జిల్లా,రాష్ట్ర,జాతీయ స్థాయిల పోటీలకు సిద్ధం చేస్తామని తెలిపారు. మొదటి బహుమతి నాగరాజు మంగత నాయక్,రెండవ బహుమతి శ్రీను,మూడవ బహుమతి కృష్ణ. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాలడుగు నాగార్జున,ప్రభాకర్ రెడ్డి, హనుమంతరావు,ప్రభాకర శర్మ,హరి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కోరుతూ మార్కెట్ కార్యదర్శి జి.జీవన్ కుమార్ కు వినతిపత్రం



**తెలుగు గళం న్యూస్ జనగామ ఆగస్టు 30**

జనగామ వ్యవసాయ గ్రేన్ మార్కెట్‌లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మార్కెట్ కార్యదర్శి జి.జీవన్ కుమార్ కు శనివారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందు నాయక్ మాట్లాడుతూ..రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పప్పుదినుసులు,వరి ధాన్యం వంటి పంటలను మార్కెట్‌కు తెస్తున్నప్పటికీ,మద్దతు ధర కు సరైన రీతిలో కొనుగోలు జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే 2025-26 మద్దతు ధరలకు వ్యాపారులు తప్పనిసరిగా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని,ప్రతి పంటను ఈ-నామ్ ద్వారా కొనుగోలు చేయాలని,వ్యాపారస్తుల సిండికేట్ వ్యవహారాలను అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు.మార్కెట్‌లో జీరో దందా వ్యాపారం పూర్తిగా అరికట్టాలని,మార్కెట్ సెస్ ఎగవేతను నివారించాలని,రైతుల సౌకర్యార్థం అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాపర్తి సోమయ్య,పట్టణ కార్యదర్శి మంగ భీరయ్య,నాయకులు నక్క యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయురాలు రుద్రమదేవి ఉద్యోగ విరమణ సన్మానం

**తెలుగు గళం న్యూస్ స్టేషన్ ఘనపూర్ ఆగస్టు 30**



జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలంలోని తాటికొండ ఉన్నత పాఠశాలలో సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయురాలు రుద్రమదేవి ఉద్యోగ విరమణ సందర్భంగా ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పీ.వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రుద్రమదేవి 39 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో వేలాది మంది విద్యార్థులకు విద్యాబోధన చేసి,వారిని సమాజంలో ఉన్నత స్థానాలకు చేర్చడంలో కీలక పాత్ర పోషించారు.వారి సేవాభావం,ప్రతిభ,విద్యాబోధనలో వైవిధ్యం సహచర ఉపాధ్యాయులకు స్ఫూర్తిగా నిలిచింది"అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్టీఎల్సీ మాజీ డైరెక్టర్ ఎర్రగట్టు స్వామి,వాగ్దేవి విద్యాసంస్థల అధినేత చందుపట్ల దేవేందర్ రెడ్డి పాల్గొని రుద్రమదేవి సేవలను ప్రశంసించారు.పాఠశాల విద్యార్థులు నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు.కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ బేతి మంజుల,స్టేషన్ ఘనపూర్ మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి,ఎంఈఓ కొమురయ్య,పీఆర్టీయూ మండల శాఖ అధ్యక్షులు గీరెడ్డి ప్రమోద్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి రఘు,వివిధ సంఘాల నాయకులు,పూర్వ ప్రధానోపాధ్యాయులు కొడ రాజేందర్,ఉపాధ్యాయులు రుద్ర,రంజిత్ కుమార్,రవీందర్,శ్రీనివాస్,మురళి,సలావుద్దీన్,అనసూయ,కృపమ్మ,సోమేశ్వరి,రవి,సువర్ణ,జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.విద్యార్థులు,ఉపాధ్యాయులు కలిసి రుద్రమదేవి-సుదర్శన్ దంపతులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా లింగమూర్తి వ్యవహరించారు.

# సిపిఐఎం రాష్ట్రకార్యదర్శి జాన్ వెస్లీ హౌస్‌అరెస్ట్



**తెలుగు గళం న్యూస్ ఆగస్టు 30**

రంగారెడ్డి జిల్లా అనాజిపుర్ భూములను అక్రమంగా రామోజీ ఫిలిం సిటీకి కట్టబెట్టడాన్ని నిరసిస్తూ చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళుతున్న సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ని ముషీరాబాద్ చౌరస్తాలోని ఇంటి వద్దనే హౌస్ అరెస్ట్ చేశారు.

గత నెల రోజులుగా సీపీఎం రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన జరుగుతున్నాయి. అక్కడ ఆందోళనలల్లో ప్రత్యక్షంగా పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీని ఇటీవలనే అరెస్టు చేశారు. రంగారెడ్డి జిల్లాలో అరెస్టులు, నిర్బంధం కొనసాగుతుంది. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా అనాజిపుర్ భూమి సమస్యలను పరిష్కరించి, పేద ప్రజలకు హక్కులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆ జిల్లా కమిటీ పిలుపు ఇచ్చింది. ఈ నేపథ్యంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అసెంబ్లీకి వెళ్తాడనే కారణంతో జాన్ వెస్లీ ని ముషీరాబాద్ చౌరస్తాలోని ఇంటి వద్దనే హౌస్ అరెస్ట్ చేశారు.వివిధ ప్రజాసంఘాల రాష్ట్ర నేతల పరామర్శకెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిటీ స్కైలాబ్ బాబు తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్ శ్రీరాం నాయక్,తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం శోభన్ తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఐత విజయ్ కుమార్ డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎస్ రజనీకాంత్ టి నాగరాజు పాటల గోపి తదితరులు జాన్ వెస్లీ ని పరామర్శించారు జాన్ వెస్లీ ని రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా హౌస్ అరెస్ట్ చేయడాన్ని ఆ సంఘాల నేతలు తీవ్రంగా ఖండించారు ప్రజలుప్రజాస్వామిక వాదులు ఖండించాలని పిలుపునిచ్చారు

# సిఐటియు రాష్ట్ర ఐదవ మహాసభల లోగో ఆవిష్కరణ




**తెలుగు గళం న్యూస్ ఆగస్టు 30**

తెలంగాణ సిఐటియు రాష్ట్ర ఐదవ మహాసభలు డిసెంబరు 7,8,9 తారీకులో మెదక్ పట్టణంలో జరగబోతున్నాయని, ఈ మహాసభలకు లోగోను ఈరోజు సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు మాట్లాడుతూ మహాసభల ఆహ్వాన సంఘం ఏర్పడి మహాసభల ఏర్పాటులు కొనసాగిస్తుందని, ఈ మహాసభల సందర్భంగా ప్రతి గ్రామంలో ఉన్న సిఐటియు అనుబంధ సంఘాల సభ్యులతో, అసంఘటిత రంగంలో పని చేస్తున్న కార్మికులతో సమావేశాలు జరుగుతున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా సమరశీలమైన పోరాటాల నిర్వహిస్తూ అగ్ర భాగాన ఉందన్నారు. ఈ రోజు కాంట్రాక్టు కార్మికుల శ్రమదోపిడికి వ్యతిరేకంగా అనేక పరిశ్రమంలో కూడా సిఐటియు పోరాడుతుందని, కార్మికులకు అండగా నిలబడతుందన్నారు. అలాగే స్కీమ్ వర్కర్లు మొదలుకొని ప్రభుత్వ రంగ కార్మికుల సమస్యల వరకు అన్ని తరగతుల కార్మికుల సమస్యల మీద నిలబడుతూ కార్మికులను సంఘటితం చేయడం, వారి హక్కులను కాపాడడం, ఉద్యోగ భద్రత తదితర విధానపరమైన అంశాలలో కూడా మన సిఐటియు కార్మిక వారిగా వక్షపాతిగా ఉంటుందన్నారు. ఇలాంటి నేపథ్యంలో జరుగుతున్న రాష్ట్ర ఐదవ మహాసభలు రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్రంలో కార్మిక వర్గం నిర్వహించే పోరాటాలకు భూమికకానుంది. మెదక్ పట్టణంలో జరిగే మహాసభల్లో ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించబోతున్నామన్నారు. అందుకని తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కార్మిక వర్గం, శ్రేయోభిలాషులు, మేధావులందరు కూడా ఈ మహాసభల జయప్రదాయానికి సహకరించాలని, ఆహ్వాన సంఘం చేసే ఏర్పాట్లకు మెదక్ పట్టణ ప్రజలు కూడా సహకరించాలని ఆయన కోరారు.

ఈరోజు మహాసభల లోగో ఆవిష్కరణ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, రాష్ట్ర సీనియర్ నాయకులు పి.రాజారావు, రాష్ట్ర ఆఫీస్ బేరర్లు ఎస్.వీరయ్య, జె.వెంకటేష్, ఎస్వీ రమ, కళ్యాణం వెంకటేశ్వరరావు, టి.వీరారెడ్డి, వంగూరు రాములు, కె.ఈశ్వర్ రావు, ఎం.పద్మశ్రీ, బి.మధు, వి.ఎస్.రావు, కురపాటి రమేష్, కాసు మాదవి, ఆహ్వాన సంఘం వైస్ చైర్మన్ ఆడివయ్య, సిఐటియు మెదక్ జిల్లా కార్యదర్శి ఎ.మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# జనగామ ఏరియా హాస్పిటల్‌లో దారుణం

## పేషెంట్ అటెండర్లపై డాక్టర్ దాడి-సిపిఎం ఆగ్రహం

**తెలుగు గళం న్యూస్ జనగామ ఆగస్టు 30**



జనగామ జిల్లా ఏరియా హాస్పిటల్‌లో శనివారం రాత్రి దారుణ సంఘటన చోటుచేసుకుంది.లింగాల గణపురం మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన దుర్గి పూలమ్మ అనే మహిళ తీవ్ర అనారోగ్యంతో ఉండడంతో ఆమెను సిపిఎం మండల కార్యదర్శి బొడ్డు కరుణాకర్,ఇతర మిత్రులతో కలిసి ఆసుపత్రికి తీసుకొచ్చారు.ఆసుపత్రిలో ట్రాలీ బాయ్ అందుబాటులో లేకపోవడంతో పూలమ్మను వారు స్వయంగా స్ట్రెచర్‌పై ఎమర్జెన్సీ విభాగానికి తీసుకువెళ్లారు.అక్కడ విధుల్లో ఉన్న డాక్టర్ స్నేహిత్,పేషెంట్‌ను అడ్మిట్ చేయమని అడిగిన సందర్భంలో తీవ్ర పదజాలంతో దూషించడమే కాకుండా,మెడికల్ ఎమర్జెన్సీ కిట్ ట్రేలో ఉన్న బాటిల్‌తో కరుణాకర్‌పై దాడి చేసినట్లు ఆరోపణలు వచ్చాయి.ఈ ఘటనతో అక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.వెంటనే సమాచారం అందుకున్న సిపిఎం నాయకులు ఆసుపత్రి వద్దకు చేరుకుని ఆందోళన వ్యక్తం చేశారు.సిపిఎం డిమాండ్ జనగామ జిల్లా కమిటీ ఈ సంఘటనను ఖండిస్తూ,సంబంధిత డాక్టర్‌ను తక్షణమే విధుల నుండి తొలగించాలని,ఆ సమయంలో డ్యూటీలో ఉన్న ఇతర సిబ్బందిపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది.

# హిమ్మత్ నగర్ లో విద్యార్థిని అర్చనకు ఘన సన్మానం

- **క్రమశిక్షణ,శ్రద్ధాసక్తులతో చదివితేనే విజయాలు-యార నీలమ్మ**

**తెలుగు గళం న్యూస్ జఫర్గఢ్**



జనగామ జిల్లా హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన ఎర్ర అర్చనకు పాఠశాల తరపున ఘన సన్మానం జరిగింది.10వ తరగతిలో 566 మార్కులు సాధించి మండలంలో రెండవ స్థానం దక్కించుకోవడంతో పాటు,బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించిన అర్చనను శనివారం హిమ్మత్ నగర్ ఉన్నత పాఠశాలలో సత్కరించారు.కార్యక్రమానికి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మంగు జయప్రకాశ్ అధ్యక్షత వహించగా,మాజీ ఎంపీటీసీ సభ్యురాలు యార నీలమ్మ సోమిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నీలమ్మ మాట్లాడుతూ..“క్రమశిక్షణ,శ్రద్ధాసక్తితో చదివితేనే అత్యుత్తమ ఫలితాలు సాధించవచ్చు.అర్చనను ఆదర్శంగా తీసుకుని రాబోయే సంవత్సరంలో మరింత మంది విద్యార్థులు బాసరలో సీట్లు సంపాదించాలని ఆశిస్తున్నాను”అని అన్నారు.ప్రధానోపాధ్యాయులు జయప్రకాశ్ మాట్లాడుతూ...విద్యార్థులు కష్టపడి చదివి ఈ సంవత్సరం కూడా పాఠశాల తరఫున మంచి ఫలితాలు సాధించాలన్నారు.అనంతరం యార నీలమ్మ రూ. 3000,జయప్రకాశ్ రూ. 1000 నగదు బహుమతులు అందజేస్తూ అర్చనను సత్కరించారు.ఈ కార్యక్రమంలో గువ్వలగూడెం హెచ్.ఎం.పిట్టల మహేందర్,పసునూరి కవిత,కదారి వసంత,వెంగల జితేందర్,దామెర ఉపేందర్,మోదుగ వనజాత,పొరిక మంజుల,భూక్యా వంశీకృష్ణ,దీకొండ మాధవి,ప్రశాంత తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఎం ఒంటరిగా పోటీ.

## సిపిఎం జిల్లా కార్యదర్శి జి.ప్రభాకర్రెడ్డి

**తెలుగు గళం న్యూస్ ఆగస్టు 30**




రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఎం పార్టీ ఉంటదిగా పోటీ చేస్తుందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి జి ప్రభాకర్ రెడ్డి అన్నారు ఈరోజు అయినవోలు మండల సిపిఎం పార్టీ విస్తృత సమావేశం వెంకటాపురంలో కే నారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగింది దీనికి ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి జి ప్రభాకర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ సిపిఎం పార్టీ జిల్లా వ్యాప్తంగా బిజెపికి వ్యతిరేక కంగా వామ పక్షాలు లౌకిక శక్తులతో కలిసి పోటీ చేస్తుందని ప్రభాకర్ రెడ్డి అన్నారు.

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా. సమస్యల పరిష్కారానికి మతోన్మాద వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తామని ఆయన తెలియజేశారు రాష్ట్రంలోనే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు లేకుంటే ప్రజలను సమీకరించి పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

??పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బోట్ల చక్రపాణి. కాడబోయిన లింగయ్యలు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు అర్హులైన లబ్ధిదారులకు ఇవ్వాలని అన్నారు రైతులకు యూరియా అందించడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు మండలంలో ప్రభుత్వ భూములు చెరువు నాళాలు ఆక్రమణకు గురి అయ్యి ప్లాటు చేస్తున్న అధికారులు పట్టించుకోవడంలేదని వారు మండిపడ్డారు వెంటనే ఆక్రమణకు గురి అయిన ప్రభుత్వ భూములను వెలికి తీయాలని లేదంటే ఆ భూములను ఇల్లు లేని పేదలను సమీకరించి గుడిసెలు వేసి పంచుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మడిగ నాగరాజు .దీకొండ ఉప్పలయ్య .రామ్కుమార్. మహేందర్. గుంశావాలి. కే కవిత గోపాల్. బూర సుధాకర్ . జక్కుల నరసయ్య.మైరాం లెంకల పెళ్లి నరసయ్య. బొమ్మ కంటి యాకయ్య మనమ్మ .పోచమ్మ సరోజన కుమారస్వామి. తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల తొలగింపు దేశానికే ప్రమాదం

- సురవరానికి రాష్ట్రస్థాయిలో గుర్తింపు ఇస్తాం: తెలంగాణ సిఎం
- గొప్ప ప్రజాస్వామికవాది : రాఘవులు

హైదరాబాద్ బ్యూరో : వన్ నేషన్%% వన్ ఎలక్షన్ కాదనీ, వన్ పర్సన్.. వన్ పార్టీ ఎలక్షన్ అనీ, ఇదే బిజెపి విధానమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని ప్రజాస్వామ్య పరిరక్షణ కోసమే నిలబెట్టామని తెలిపారు. దేశంలో ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో సురవరం సుధాకర్‌రెడ్డి లాంటివారు ఎంతో అవసరమని చెప్పారు. సువరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభను సిపిఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించారు. సురవరం చిత్రపటానికి సిఎం రేవంత్‌రెడ్డి సహా పలువురు పూలమాలవేసి నివాళులర్పించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వరరావు, సిపిఐ ప్రధాన కార్యదర్శి డి రాజా, సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు, కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, జస్టిస్ ఎన్‌వి రమణ, సురవరం సతీమణి బివి విజయలక్ష్మి, టిపిసిసి అధ్యక్షులు బి మహేష్‌కుమార్‌గౌడ్, బిఆర్‌ఎస్ నేత బోయినపల్లి వినోద్‌కుమార్, మాజీ ఎంపీ కెవిపి రామచంద్రరావు, ఎంపి ఈటల రాజేందర్, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, టీజేఎస్ అధ్యక్షులు కోదండరామ్, ప్రొఫెసర్ హరగోపాల్, కాశీం, సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ, సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, సిపిఐ(ఎంఎల్) న్యూడెమొక్రసీ నేత బి ప్రదీప్, ఎంసిపిఐ(యూ) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్, ఆరెస్పీ రాష్ట్ర కార్యదర్శి జానకి రాములు, ఎస్‌యుసిఐ(సి) రాష్ట్ర కార్యదర్శి మురహరి, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రాజా, సిపిఐ(ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శి ప్రసాదన్న, సిపిఐ ఏపీ కార్యదర్శి కె రామకృష్ణ, తదితరులు ప్రసంగించారు.

**కలిసికట్టుగా పోరాడాలి : రేవంత్‌రెడ్డి**

రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ%% జాతీయ స్థాయిలో పాలకుల విపరీతమైన పోకడలను కట్టడి చేసేందుకు, రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు కాంగ్రెస్, కమ్యూనిస్టులు, భావసారూప్యత కలిగిన వారమంతా కలిసి కట్టుగా పోరాడాల్సిన అవసరముందని అన్నారు. ప్రజాస్వామిక మూల సిద్ధాంతానికి విరుద్ధంగా కేంద్రంలో పాలన సాగుతోందన్నారు. ప్రజల ప్రాథమిక హక్కులను హరించే ప్రమాదకర పరిస్థితులున్నాయని చెప్పారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి




**తెలుగు గళం న్యూస్ జ జూబ్లీహిల్స్ నియోజకవర్గం**

షేక్‌పేట్ డివిజన్‌లో శనివారం మంత్రి వివేక్ వెంకటస్వామి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. షేక్‌పేట్ ఓయూ కాలనీలో సీసీ రోడ్, ఓపెన్ జిమ్ నిర్మాణ పనులకు, రెండులు కలిపి మొత్తం 1 కోటి 24 లక్షల రూపాయల విలువైన పనులు త్వరలో జరగనున్నవి.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు నవీన్ యాదవ్, అజారుద్దీన్, స్థానిక కార్పొరేటర్ రషీద్ ఫరాజుద్దీన్ పాల్గొన్నారు. అనంతరం, ఓయూ కాలనీలోని వినాయక మండపాలను వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి వివేక్ వెంకటస్వామిని ఆలయ కమిటీ మరియు మండప నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.

# కళారంగాల తో విద్యార్థులలో చదువులపై ఆసక్తి



**: సందీప్ కుమార్**

విద్యతోపాటు, కళా రంగాలలో శిక్షణ పొందుతున్న విద్యార్థులలో చదువు పట్ల మరింత ఆసక్తి పెరుగుతుందని రాష్ట్రపతి నిలయం హైదరాబాద్ విజిటర్స్ ఫెలిసిటేషన్ సెంటర్ ఇన్చార్జి సందీప్ కుమార్ అన్నాడు. హైదరాబాద్ రాష్ట్రపతి నిలయంలో కోవిద ఆర్ట్స్ అండ్ కల్చరల్ అకాడమీ కళాబంధు డాక్టర్ పి అనూహ్య రెడ్డి ఆధ్వర్యంలో చిన జీయర్ స్వామి ఆస్థాన నాట్య విద్వాంసులు ఘంటసాల పవన్ కుమార్ కొరియో గ్రఫీతో అష్టలక్ష్మి బ్యాలెను, శ్రీలక్ష్మి కూచిపూడి డాన్స్ అకాడమీ గురువు అనుదీప్తి శిష్య బృందం ద్వారా నవదుర్గ బ్యాలెను ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని అకాడమీ చీఫ్ అడ్వైసర్ చినుకు పిఎన్ మూర్తి పర్యవేక్షించారు.నాట్య గురువులు అనుదీప్తి, నిహారిక నృత్యకారులను అభినందించి సందీప్ కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం కనులవిందుగా అద్భుతంగా ప్రదర్శించబడిందన్నారు. భవిష్యత్తులో కోవిదా ఆర్ట్స్ అండ్ కల్చరల్ అకాడమీ చేయబోతున్న కార్యక్రమాలకు తగిన అవకాశాలు కల్పిస్తామని, ఢిల్లీ రాష్ట్రపతి భవనంలో కూడా ఇటువంటి ప్రదర్శనలకు అవకాశం కల్పించేలా కృషి చేస్తామని తెలియజేశారు. అనంతరం కళాబంధు డాక్టర్ పి అనూహ్య రెడ్డి సందీప్ కుమార్ ను ఆత్మీయంగా సత్కరించారు.

## సురవరం జీవితం అందరికీ ఆదర్శం :డి రాజా



సమాజంలో చైతన్యాన్ని పెంచేందుకు నిరంతరం శ్రమించిన కమ్యూనిస్టు యోధుడు సురవరం సుధాకర్‌రెడ్డి అని కొనియాడారు. విద్యార్థి రాజకీయాల నుంచి జాతీయ రాజకీయాల వరకు ఎంత ఎత్తుకు ఎదిగినా ఆయన నమ్మిన సిద్ధాంతాన్ని వీడలేదన్నారు. ఏ జెండాను మోయడం గొప్పగా భావించారో చివరి శ్వాస వరకు ఆ జెండా నీడలోనే ఉండటం చాలా అరుదు అని అన్నారు. సురవరం సుధాకర్ రెడ్డికి రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు ఉండే విధంగా మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు.

**సమరశీల ఉద్యమాలకు సమాయత్తం కావాలి : రాఘవులు**

సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డి గొప్ప ప్రజాస్వామికవాది అని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు అన్నారు. పార్టీని నడిపిన తీరు, ప్రజలతో మమేకమైన పద్ధతి, ఉద్యమాలను నిర్వహించడంలో ఆయన చెరగని ముద్ర వేశారని అన్నారు. కమ్యూనిస్టు భావజాలానికి భిన్నంగా ఉండే వారినీ ఆయన ఆకర్షిస్తారని చెప్పారు. విషయం మీద రాజీపడకుండా అందర్నీ కలుపుకునిపోయే వ్యక్తిత్వం ఉందన్నారు. విశాల ప్రజానీకాన్ని, శక్తులను కలుపుకునిపోవడం ఇప్పుడు ఎంతో అవసరమని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యానికి, లౌకికవాదానికి, హేతువాద భావజాలానికి తీవ్ర ప్రమాదం ఏర్పడిందన్నారు. వాటిని రక్షించుకునేందుకు సమరశీల ఉద్యమాలకు సమాయత్తం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

**సురవరం జీవిత సామాజిక కార్యకర్తలకు, రాజకీయ పార్టీలకు ఒక సందేశంగా మారాలి : డి.రాజా**

దేశం రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువల కోసం సురవర సుధాకర్ రెడ్డి నిబద్ధతతో నిలబడి పోరాడారని, ఆయన జీవితం నేటి సామాజిక కార్యకర్తలకు ఆదర్శం కావాలని, దేశంలోని అన్ని రాజకీయ పార్టీలకు ఒక సందేశంగా మారాలని డి.రాజా అన్నారు. దేశం నేడు క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటుందని, మితవాద శక్తులు నేరుగా రాజ్యాంగంపైనే దాడి చేస్తున్నాయని, ఇలాంటి పరిస్థితిలో సుధాకర్ రెడ్డి మరణం దేశానికే తీరని లోటని చెప్పారు.

